నవభూమి
హైదరాబాద్
14 మార్చి ,2025 శుక్రవారం|పేజీలు:7
www.epaper.navabhoomi.in

# దర్జాగా కబ్జా!?

## ప్రభుత్వ స్థలాన్ని అమ్మేశారు..

- ప్రధాన పార్టీలకు చెందిన స్థానిక నాయకుల కుమ్మక్కు
- గోపీనగర్‌లోని పోస్టాఫీసు, కమ్యూనిటీ హాల్ స్థలం స్వాహా
- డిప్యూటీ కలెక్టర్‌కు 'జనం కోసం' ఫిర్యాదు





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 13:** ప్రధాన రాజకీయ పార్టీల నాయకులంతా కలిసి ప్రభుత్వ స్థలాన్ని అమ్మేశారు. కోట్లాది రూపాయల విలువచేసే పోస్టాఫీస్, కమ్యూనిటీ హాల్ స్థలాన్ని తెగనమ్మి సొమ్ము చేసుకున్నారు. సర్కారు జాగాను కబ్జా చేయడంలో ఓ బిల్డర్ కీలకపాత్ర పోషించాడు. ఈ భూ అక్రమణలో కబ్జాదారుల ప్రలోభాలకు లొంగని కొంత మంది స్థానిక నాయకులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయడంతో గతంలో కూల్చివేశారు. మళ్లీ షెడ్డు నిర్మించి కిరాయికి ఇచ్చుకున్న ఆక్రమణదారుల భూ బాగోతాన్ని స్థానిక నాయకులతో కలిసి జనం కోసం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి గురువారం శేరిలింగంపల్లి మండల డిప్యూటీ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. పూర్తి వివరాలిలా ఉన్నాయి. శేరిలింగంపల్లి మండలం, శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని గోపి నగర్ లో గల శేరిలింగంపల్లి గ్రామ సర్వే నెంబర్ 64/1 లోని 2300 గజాల ప్రభుత్వ స్థలాన్ని ప్రజా అవసరాల నిమిత్తం ప్రభుత్వం కేటాయించింది. ప్రొసీడింగ్ నెం. ఎల్.సి.1/3670/2009, తేది 2-9-2010 ద్వారా అప్పటి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఎం.దాన కిషోర్ ఉత్తర్వులు జారీ చేశారు. బీసీ హాస్టల్ భవన నిర్మాణం కోసం 750 గజాలు, కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం 1410 గజాలు, సబ్ పోస్ట్ ఆఫీస్ కోసం 200 గజాల స్థలాన్ని కేటాయించారు. బీసీ హాస్టల్ భవనాన్ని నిర్మించగా మిగతా స్థలం ఖాళీగానే ఉండిపోయింది.

ఈ సర్కారు జాగాపై కన్నేసిన గోపినగర్ కు చెందిన ఓ బిల్డర్ ఇందులో గదులు నిర్మించి కొంత మందికి అమ్మేశాడు. ఈ కబ్జా బాగోతానికి ఎవ్వరూ అడ్డు రాకుండా స్థానికంగా ఉన్న ప్రధాన పార్టీల రాజకీయ నాయకులతో పాటు మరి కొంత మందికి వాటాలు ఇచ్చాడు. కాగా ఈ కబ్జాదారుల ప్రలోభాలకు లొంగని కొంతమంది నాయకులు రంగారెడ్డి జిల్లా కలెక్టర్, రాజేంద్రనగర్ ఆర్డీఓ, శేరిలింగంపల్లి మండల డిప్యూటీ కలెక్టర్ కు గత ఏడాది ఏప్రిల్ 14వ తేదీన ఫిర్యాదు చేశారు. రెవెన్యూ అధికారులు కూల్చివేయడానికి వెళ్ళగా దాన్ని అడ్డుకునేందుకు ఆ స్థలాన్ని కొనుక్కున్న ఓ మహిళతో కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడేలా సదరు భూ కబ్జాదారుడు ఉసిగొల్పాడు. కబ్జా చేసిన బిల్డర్ ఆ స్థలంలో తిరిగి షెడ్డు నిర్మించి కొంతమేర కిరాయికి ఇచ్చి సొమ్ము చేసుకుంటున్నాడు. ఈ అక్రమ కబ్జా భాగోతాన్ని వ్యతిరేకించిన స్థానిక నాయకులు కొందరు జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఆశ్రయించారు. గురువారం శేరిలింగంపల్లి మండల నాయిబ్ తహసిల్దార్ కు లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. అక్రమ నిర్మాణాలను వెంటనే కూల్చివేసి కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని కసిరెడ్డి భాస్కర్ రెడ్డి డిమాండ్ చేశారు.

# తాగునీటి పైపులైన్లకు నిధులు మంజూరు చేయాలి

- శేరిలింగంపల్లిలో డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలి
- జలమండలి ఎండీని కోరిన పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 13:** జలమండలి ప్రధాన కార్యాలయంలో మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డిని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ గురువారం కలిశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో చేపట్టవల్సిన పలు అభివృద్ధి పనులకు నిధుల మంజూరీ గురించి చర్చించారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న డ్రైనేజి సమస్యల పరిష్కారానికి నిధులు విడుదల చేయాలని కోరారు. పెరుగుతున్న జనావాసాలకు అనుగుణంగా కాలనీవాసుల దాహార్తిని తీర్చడానికి, మిగిలిపోయిన అసంపూర్తి మంచి నీటి పైప్ లైన్ నిర్మాం కోసం నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, ఎండాకాలంను దృష్టిలో పెట్టుకొని సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. జలమండలి ఎండీ అశోక్ రెడ్డి సానుకూలంగా స్పందించి పైన పేర్కొన్న సమస్యలపై నిధులు మంజూరు చేస్తానని, సీవరేజ్ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని దశల వారీగా నిధులను సమకూరుస్తానని చెప్పారని ఎమ్మెల్యే తెలిపారు.

# జర్నలిస్టుల ఆరోగ్యాన్ని కాపాడాలి

- రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ నేతృత్వంలో మంత్రిని కలిసిన యూనియన్ ప్రతినిధి బృందం
- హెల్త్ కార్డులు పనిచేయకపోవడంతో అప్పులు చేసి చికిత్స పొందుతున్నారు
- జర్నలిస్టులు తమ విధులను సజావుగా నిర్వహించేందుకు, సంఘ వ్యతిరేక శక్తుల నుంచి రక్షణ కల్పించేందుకు చర్యలు తీసుకోవాలి
- సానుకూలంగా స్పందించిన మంత్రి మల్లు భట్టి విక్రమార్క





**కూకట్ పల్లి, మార్చి 13, నవభూమి ప్రతినిధి:** గత ఐదేళ్లుగా రాష్ట్రంలో జర్నలిస్టుల ఆరోగ్య పథకం అమలుకాక పోవడంతో, అప్పులు చేసి చికిత్స పొందే పరిస్థితి నెలకొందని వారి ఆరోగ్యాన్ని కాపాడాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) ప్రతినిధి బృందం డిప్యూటీ సీఎం మల్లు బట్టు విక్రమార్క ను కలసి వినతి చేశారు. గురువారం నాడు అసెంబ్లీ లాబిలో ఉప ముఖ్యమంత్రి మరియు ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కను, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ నేతృత్వంలో యూనియన్ ప్రతినిధి బృందం కలిసి జర్నలిస్టుల ప్రధాన సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్ళింది. గత ప్రభుత్వం 2015లో ఉద్యోగులతో పాటు జర్నలిస్టులకు అందించిన హెల్త్ కార్డులు కొంతకాలం ఎంతో ప్రయోజనం చేకూర్చాయని, గడిచిన ఐదేళ్లుగా ఆసుపత్రుల్లో అవి చెల్లకపోవడంతో, అనారోగ్యలకు గురవుతున్న జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు పడరాని తిప్పలు పడుతున్నట్లు విరాహత్ అలీ ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల ఆరోగ్య పథకాన్ని సమర్ధవంతంగా అమలుచేస్తామని గత అసెంబ్లీ ఎన్నికల మెనిఫెస్టోలోకాంగ్రెస్ పార్టీ పొందుపర్చడంతో జర్నలిస్టులు ఎంతో సంతోషపడ్డారాని ఆయన గుర్తుచేసారు. అయితే ఇంకా అది అమలుకాక పోవడంతో జర్నలిస్టులు నిరాశ చెందుతున్నట్లు ఆయన తెలిపారు. కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందే ఆర్థిక స్థోమత లేక ఇప్పటికే పలువురు జర్నలిస్టులు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. వెంటనే ఆరోగ్య పథకాన్ని అమలు పరిచి, జర్నలిస్టుల అకాల మరణాలను ఆపేందుకు చర్యలు చేపట్టాలని విరాహత్ అలీ కోరారు. అలాగే రాష్ట్రంలో జర్నలిస్టులు తమ విధులను సజావుగా నిర్వహించేందుకు, సంఘ వ్యతిరేక శక్తుల నుంచి వారికి రక్షణ కల్పించేందుకు, జర్నలిస్టుల సంక్షేమం కోసం ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వాలు అనేక జీవోలు తెచ్చి ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశాయని, రాష్ట్ర విభజన తర్వాత ఆ కమిటీలు నిర్వీర్యమై పోయినట్లు ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వేజ్ బోర్డు సిఫార్సుల అమలును పర్యవేక్షించే త్రైపాక్షిక కమిటీ, వర్కింగ్ జర్నలిస్ట్స్ వేల్ఫేర్ ఫండ్ కమిటీ, జర్నలిస్టులపై దాడుల నివారణకు హైపవర్ కమిటీతో పాటు ఇతర కమిటీలను పునరుద్దరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా వినతి పత్రాన్ని అందించారు. టీయూడబ్ల్యూజే వినతిపై డిప్యూటీ సియం భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించారు. జర్నలిస్టులకు ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందన్నారు. యూనియన్ ప్రతినిధి బృందంతో త్వరలో సమావేశమై సమస్యలపై కులంకుశం గా చర్చిస్తానని ఆయన భరోసా ఇచ్చారు. డిప్యూటీ సియంను కలిసిన ప్రతినిధి బృందంలో టీయూడబ్ల్యూజే ఉప ప్రధాన కార్యదర్శి కలుకూరి రాములు, జర్నలిస్ట్స్ హెల్త్ కమిటీ కన్వీనర్ ఏ.రాజేష్, హెచ్.యూ.జే అధ్యక్షుడు శిగా శంకర్ గౌడ్, ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యుడు రజనీకాంత్ తో పాటు పలువురు సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# అర్జున్ నగర్‌లో ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు





**కంటోన్మెంట్ ,నవభూమి ప్రతినిధి ,మార్చ్ 13 :** శాసనమండలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను కంటోన్మెంట్ రెండో వార్డ్ లోని అర్జున్ నగర్ లో అంగన్వాడి కేంద్రంలో బోయిన్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టి ఎన్ శ్రీధర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు . గురువారం అర్జున్ నగర్ అంగన్వాడి కేంద్రంలో కేక్ కట్ చేసి చిన్నారులకు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలని కోరారు కార్యక్రమంలో టివిఎన్ శ్రీనివాస్ తో పాటు శ్రీనివాస్ , దేవాలపల్లి శ్రీనివాస్ షాంరెడ్డి, నర్సింహా , ప్రవీణ్ణ, అంగన్వాడి టీచర్ లలిత లు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో శూన్యం:



**షాద్‌నగర్,నవభూమి ప్రతినిధి-** కొత్తూరు మండలంలోని గూడూరు గ్రామ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పెంట్లి మడుగు రాజు గౌడ్ విలేకరుల ముందు సమావేశమయ్యారు ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడిన తర్వాత రాష్ట్ర పరిస్థితులు అయోమయంలో పడిపోయాయని అన్నారు గతంలో టిఆర్ఎస్ పార్టీ ఉన్న సమయంలో పార్టీ యొక్క ప్రజల సంక్షేమ కోసం ప్రజల అభివృద్ధి కోసం బంగారు తెలంగాణ కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ఏర్పాటు అభివృద్ధి బాటపై అడుగు ముందుకేసారని అన్నారు కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడిన తర్వాత ముఖ్యంగా రైతులు రైతుబంధు పడలేక ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు విద్యార్థులకు సరైన ఉద్యోగ అవకాశాలు కూడా లేవని రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రభుత్వ పాలన వైఖరి ఎంతో చెండాలంగా ఉందని కనుక రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం ఆలోచనలు చేయాలని అన్నారు షాద్ నగర్ నియోజకవర్గం లో స్థానిక ఎమ్మెల్యే గ్రామాల అభివృద్ధిలలో ఏమాత్రం పట్టించుకోవడంలేదని కొన్ని గ్రామాలలో రోడ్లు నిర్మాణాలు కూడా లేవని అన్నాడు కనుక స్థానిక ఎమ్మెల్యే గ్రామాలలో తిరిగి అభివృద్ధి చేయాలని పెంట్లి మడుగు రాజు గౌడ్ ప్రశ్నించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు రాజు గౌడ్ తో పాటు నాయకులు పాల్గొన్నారు

# కమిషనరేట్ పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు

**ఖమ్మం, క్రైం, నవభూమి, మార్చి 13:** హెూలీ సందర్భంగా ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ ఆంక్షలు అమలులో వుంటాయని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. హెూలీ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని రోడ్లపై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించిన, వాహనాలపై గుంపులు గుంపులుగా తిరుగుతూ పరిచయం లేని వ్యక్తులపై రంగులు జల్లడం, వాహనలపై వెళ్లేవారిపైనా వారి అనుమతి లేకుండా బలవంతంగా రంగులు చల్లిన, గొడవలు సృష్టించిన కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# ఐకానిక్ వైట్ విస్కీ భారతదేశ యువతకు ప్రీతిపాత్రం

- ఉత్తమ ట్రెండింగ్ బ్రాండ్‌గా 50 లక్షల కేసులు
- జాతీయంగా ప్రారంభమైన 2వ ఏట ఈ బ్రాండ్ కేవలం 344 రోజులలో 50 లక్షలు లేదా 5 మిలియన్ల కేసులను విక్రయం.

**ఖైరతాబాద్ మార్చి 13( నవభూమి ప్రతినిధి) -** ఐకానిక్ వైట్ విస్కీ భారతదేశ యువతకు ప్రీతి పాత్రమయ్యింది, ఉత్తమ ట్రెండింగ్ బ్రాండ్ గా 50 లక్షల కేసులు దాటిపోయిందిలిజాతీయంగా ప్రారంభమైన రెండవ సంవత్సరములో ఈ బ్రాండ్ కేవలం 344 రోజులలో 50 లక్షలు లేదా 5 మిలియన్ల కేసులను విక్రయించింది ప్రెస్టీజ్ అబౌ స్పిరిట్స్ విభాగములో వైట్ విస్కీ యొక్క అపూర్వ అభివృద్ధి ఏబిడి యొక్క స్థానాన్ని మరింత బలోపేతం చేసింది ముంబై, మార్చ్ 13, 2025: భారతదేశములో 3వ అతిపెద్ద స్పిరిట్స్ కంపెనీ ఐకానిక్ వైట్ ఇంటర్నేషనల్ గ్రెయిన్ విస్కీ తయారీదారు అయిన అలీడ్ బ్లెండర్స్ అండ్ డిస్టిలర్స్ లిమిటెడ్ (ఏబిడి), ఆర్థిక సంవత్సరములో ఇంకా మూడు వారాలు మిగిలి ఉండగా, తన ప్రధాన బ్రాండ్ ఎఫ్?వై24-25 లో 50 లక్షల లేదా 5 మిలియన్ల కేసుల అమ్మకాలను దాటి ఒక ముఖ్యమైన మైలురాయిని సాధించినట్లు తెలిపి, ప్రపంచవ్యాప్తంగా అత్యంత-వేగంగా అభివృద్ధి చెందుతున్న బ్రాండ్స్ లో ఒకటిగా తన స్థానాన్ని బలపరచుకుంది. సెప్టెంబరు 2023 లో తన ప్రారంభము నుండి, ఐకానిక్. వైట్ విస్కీ తన సమకాలీన ఉత్పత్తి డిజైన్ మరియు ధృఢమైన వినియోగదారు డిమాండ్ ఆధారంగా ప్రెస్టీజ్ %ఐ% అబౌ విభాగములో వేగాన్ని పుంజుకుంది. ఐకానిక్ వైట్ విస్కీ ప్రవేశపెట్టబడినప్పుడు తూర్పు మరియు ఉత్తర భారతములో ఎఫ్‌వై22-23 లో 302 లక్షల కేసుల అమ్మకాలను రికార్డ్ చేసింది. ఎఫ్‌వై23-24 లో అమ్మకాలు 22.7 లక్షల కేసులకు పెరిగాయి, దీనితో డ్రింక్స్ ఇంటర్నేషనల్'స్ మిలియనీర్'స్ క్లబ్ రిపోర్ట్ 2024 ప్రకారం దీనికి 2023 కొరకు ప్రపంచవ్యాప్తంగా అత్యంత-వేగంగా అభివృద్ధి చెందిన స్పిరిట్స్ బ్రాండ్ గా గుర్తింపు పొందింది. తన విశేషమైన పురోగతిని కొనసాగిస్తూ, ఈ బ్రాండ్ ఎఫ్?వై24-25లో 50 లక్షలు లేదా 5 మిలియన్ కేసులను అధిగమించింది. ఐకానిక్ వైట్ విస్కీ మైలురాయి గురించి మాట్లాడుతూ, ఆలోక్ గుప్త, మేనేజింగ్ డైరెక్టర్, అలీడ్ బ్లెండర్స్ అండ్ డిస్టిలర్స్ లిమిటెడ్, ఇలా అన్నారు " తన అధునాతన బ్లెండ్ మరియు స్టైలిష్ ప్యాకేజింగ్ కొరకు యువతలో ప్రాచుర్యంలో ఉన్న విస్కీగా ఐకానిక్ భారతదేశములోనే మొదటి స్థానములో నిలిచి ఎఫ్?వై 25 లో కేవలం 344 రోజులలో 50 లక్షల కేసులను దాటడం అనేది ఏబిడికి ఒక నిర్వచించే క్షణము. ఈ బ్రాండ్ ఎల్?డిఏ బ్రాకెట్ లోకి ప్రవేశిస్తున్న వయసుకు వచ్చిన వినియోగదారుల ఊహలను తెలుసుకోగలుగుతున్న విధానానికి, అలాగే ప్రతిష్ఠాత్మక ప్రపంచవ్యాప్త విస్తరణ ప్రణాళికలతో 5 దేశాలలో అంతర్జాతీయ గుర్తింపు పొందినందుఉ మేమెంతో గర్విస్తున్నాము.ఈ మైలురాయి దేశీయంగా ప్రపంచవ్యాప్తంగా మా ఏకీకృత తయారీ పంపిణి బలాలను పెంచుతూ, అధిక-మార్జిన్ ప్రెస్టీజ్ అండ్ అబౌ విభాగములో మా ఉనికిని పెంచడముపై మా వ్యూహాత్మక దృష్టిని ప్రతిబింబిస్తుంది." వైట్ విస్కీ యొక్క విజయము గురించి మాట్లాడుతూ, బిక్రం బసు, చీఫ్ ఇన్నొవేషన్ అండ్ స్ట్రాటజీ ఆఫీసర్, అలీడ్ బ్లెండర్స్ అండ్ డిస్టిలర్స్ లిమిటెడ్, ఇలా అన్నారు ఐకానిక్ పనితీరుకు నాకెంతో సంతోషంగా ఉంది. దీనిని సమర్థవంతంగా అభిరుచితో నడిపించిన మా బృందాలకు ప్రశంసలు దక్కాలి. ఇంతవరకు ఎలాంటి టెలివిజన్, ప్రధాన ఈవెంట్ లేదా సెలెబ్రిటి ఎండార్స్మెంట్ యాక్సెస్ చేయకుండా ఒక సాధారణ ఆలోచన మరియు బ్రాండ్ నిర్మాణముతో మార్కెట్లలో ఈ రకమైన వినియోగదారు ప్రేమను పొందడము చాలా ఆనందంగా ఉంది. ఐకానిక్ఒ క గేమ్ చేంజర్ గా సామర్థ్యాన్ని కలిగి ఉంది. "ఐకానిక్ విస్కీ విజయము తన అత్యున్నతమైన కళాత్మకతను ప్రాధాన్యపరుస్తూ తన బహుళ అంతర్జాతీయ ప్రశంసల ద్వారా పునరుద్ఘాటించబడుతుంది. ఈ విస్కీ ఇంటర్నేషనల్ స్పిరిట్స్ ఛాలెంజ్ (ఐఎస్?సి) 2024, ఇంటర్నేషనల్ విస్కీ కాంపెటీషన్ (ఐడబ్ల్యుసి) 2024 మరియు ఇండియా వైన్ స్పిరిట్స్ అవార్డ్స్ (ఐడబ్ల్యుఎస్?ఏ) 2024 లో బంగారు పతకాలు అందుకుంది. అదనంగా, దీనికి అంతర్జాతీయ ప్రమాణాల ప్రీమియం విస్కీ గా తన స్థాయిని పునరుద్ఘాటిస్తూ, మాండె సెలెక్షన్ 2024లో గోల్డ్ క్వాలిటి అవార్డ్ మరియు బ్రూసెల్స్ లో ఇంటర్నేషనల్ టేస్ట్ ఇన్స్టిట్యూట్ 2024 వద్ద సుపీరియర్ టేస్ట్ అవార్డ్ కూడా ఇచ్చి సత్కరించారు.

# మహిళా కవయిత్రి మొల్లమాంబ జీవితం ఆదర్శనీయం

- బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు విక్రమ్ గౌడ్

**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, మార్చ్ 13 :** సంస్కృతంలో ఉన్న రామాయణన్ని పండితుల నుంచి సామాన్య ప్రజల వరకు అర్థమయ్యే రీతిలో అచ్చమైన తెలుగులో రచించిన మహాఖ్యాతి మొల్ల మాంబకే దక్కుతుందని బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు విక్రమ్ గౌడ్ అన్నారు. గురువారం మొల్ల జయంతి సందర్భంగా ఓయు లోని ఆర్ట్స్ కళాశాల వద్ద ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళుర్పించారు.కడప జిల్లాలోని నిరుపేద కుమ్మరి కుటుంబంలో 14వ శతాబ్దంలో జన్మించినదని అన్నారు. చిన్నతనం నుంచే రాముడిపై దైవభక్తి ఉండడం వల్ల రామాయణ%శీ% రాయాలనే ఆలోచన భీజం బాల్యం నుంచే పడిందని అన్నారు. ఒక శూద్ర స్త్రీ రామాయణన్ని రాయడాన్ని కొన్ని వర్గాలు రచనలను జీర్ణించుకోలేక పోయారని ప్రతీ ఒక్కరికీ రామాయణం చేరడం మొల్లమాంబ కృషితోనే సాధ్యం అని, విద్య ఎవరి సొత్తు కాదని ఆ రోజుల్లోనే నిరూపించిన తొలి మహిళా రచయిత్రి మొల్లమాంబ అని విక్రమ్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కుంభంపాటి సత్యనారాయణ ప్రజా ప్రతి పోదిల్ల సతీష్ ,రాంబాబు ప్రజాపతి, రాము ప్రజాపతి, మనోజ్ కుమార్ బీసీ నాయకులు పాల్గొన్నారు




# ప్రజలకు అండగా ఉంటా : కూన శ్రీశైలం గౌడ్





**కుత్బుల్లాపూర్- మార్చి13:(నవభూమి ప్రతినిధి)** యోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద రోజువారి కార్యాచరణలో భాగంగా నియోజకవర్గం ప్రజల స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్ఐ కార్యదర్శి రాకేష్ ముదిరాజ్ ని శాలువాతో సత్కరించారు. ప్రజల నుండి వచ్చిన పలు ఆహ్వానాలు, వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.నియోజకవర్గం ప్రజలు అధైర్య పడవద్దు అండగా ఉంటానన్నారు. ఎంతమంది కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమన్ని అడ్డుకునే ప్రయత్నం చేసిన ప్రజా శ్రేయస్సే మా సంకల్పం అన్నారు.. ఇంటింటికి ఇందిరమ్మ పాలన అందించడమే ఈ ప్రభుత్వ లక్ష్యం అన్నారు నియోజవర్గంలో అర్హులైన ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ కవితకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అల్వాల్ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి



**అల్వాల్, నవభూమి ప్రతినిధి, మార్చ్ 14 :** శాసనమండలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత కు అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమెను కలిసి పుష్పగుచ్చని అందజేశారు . చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి తో పాటు టిఆర్ఎస్ నాయకురాలు తులా ఉమా , నిర్మల రెడ్డిలు పాల్గొన్నారు

## మల్కాజిగిరి డివిజన్ ఆనంద్ బాగ్‌లో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ పాదయాత్ర

### రూ.20 లక్షలతో సిసి రోడ్డు పనులు



**మల్కాజిగిరి – నవభూమి ప్రతినిధి :** ఆనంద్ బాగ్ లోని శ్రీధర్ ఎన్ క్లేవ్, మంజు రంగా అపార్ట్మెంట్ ప్రాంతాల్లో మల్కాజిగిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎన్ జగదీష్ గౌడ్ గురువారం పాదయాత్ర నిర్వహించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గత నెలలో ఇక్కడి కాలనీవాసులు సిసి రోడ్డు నిర్మించాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి కి వినతి పత్రం ఇచ్చారు. ఈ క్రమంలోనే సిసి రోడ్డు నిర్మాణం కోసం 20 లక్షల రూపాయలను ఎమ్మెల్యే మంజూరు చేయించిన విషయాన్ని కాలనీ వాసులకు జగదీష్ గౌడ్ తెలిపారు. త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని ఆయన హామీ ఇచ్చారు. బ్రహ్మరాంబిక కాలనీ వాసుల డ్రైనేజీ సమస్యను కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి అధ్యక్షులు సుధాకర్ శర్మ , సుమలత శర్మ , బి వి ఎస్ శాస్త్రి శ్రీధర ఎన్ క్లేవ్ అధ్యక్షులు శ్రీనివాస్ , కార్యదర్శి సూర్యకుమారి, కె వీ ఎస్ సుబ్రహ్మణ్యం,మురళి కృష్ణ ఆనంద్ బాగ్ అధ్యక్షులు, రుక్మిణి, బలరామ్, కె వి చారి, జయమ్మ, విశ్వానంద్ శాస్త్రి, వేణు, రంగ నాయక్ శాస్త్రి,ఎం వి లక్ష్మణ్,వేంకటేశ్వర రావు, కారుణ్య, గణేష్, శివాజీ, సాయి గీత,కవిత,సుధా,వెంకన్న, రేనా, రాజు పాల్గొన్నారు.

## అల్వాల్‌లో మాజీమంత్రి విజయ రామారావు రెండో వర్ధంతి వేడుకలు

**అల్వాల్,నవభూమి ప్రతినిధి , మార్చ్ 14 :** మాజీ మంత్రి, సిబిఐ మాజీ డైరక్టర్ కే. విజయరామారావు రెండవ వర్ధంతి వేడుకలు అల్వాల్ జెఎసి సెంటర్ లో ఘనంగా జరిగాయి. గురువారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి పట్లోల్ల సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో విజయరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిబిఐ డైరక్టర్ గా, రాష్ట్ర మంత్రిగా విజయరామారావు సేవలు మరువలేనివి, నిజాయితీ, నిబద్ధతతో ప్రజలకు సేవలు అందించిన విజయరామారావు నేటి ప్రభుత్వ ఉద్యోగులకు, ప్రజా ప్రతినిధులకు మార్గదర్శకులు అని అన్నారు. గతంలో విజయరామారావు వద్ద పి ఏ గా పని చేసిన విజయ్ ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో కిరణ్ తో పాటు స్థానికులు పాల్గొన్నారు



# అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

- నేతాజీనగర్ లో సీసీ రోడ్డు పనుల పరిశీలన
- గచ్చిబౌలి కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి





**శేరిలింగంపల్లి- నవభూమి ప్రతినిధి, మార్చి 13:** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలో గల నేతాజీ నగర్ లో రూ.20 లక్షలతో సీసీ రోడ్డు పనులను గురువారం జిహెచ్ఎంసి అధికారులు, కాలనీ వాసులతో కలిసి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో ఎక్కడా రాజీ పడకుండా నాణ్యత ప్రమాణాలను పాటించే విధంగా ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలని సూచించారు. కాలనీ వాసులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లెవెల్స్ సరి చూసుకుంటూ వీలైనంత త్వరగా సీసీ రోడ్డు పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. గచ్చిబౌలి డివిజన్ లో ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా గచ్చిబౌలి డివిజన్ లో మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు గత నాలుగేళ్లలో కోట్లాది రూపాయల నిధులు ఖర్చు చేసి అభివృద్ధి పనులు చేపట్టామని, మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి తీసుకువచ్చిన వెంటనే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు భేరి రాంచందర్ యాదవ్, ఉపాధ్యక్షుడు రాయుడు, రాజేశ్వరమ్మ, జయ రెడ్డి, రవి నాయక్, తిరుపతి, సంతోష్, శ్రీనివాస్, చారి, గణేష్ నాయక్, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు

# శాసన మండలి సభ్యునిగా ఎన్నికైన డాక్టర్ అద్దంకి దయాకర్



**హైదరాబాద్, నవభూమి ప్రతినిధి , మార్చ్ 14 :** శాసన మండలి సభ్యునిగా డాక్టర్ అద్దంకి దయాకర్ నియమితులయ్యారు . గురువారం ఈ మేరకు తన తల్లి, భార్య మరియు మంత్రులు నాయకులతో కలిసి ఎన్నికైన పత్రం అందుకున్నారు. ఎట్టకేలకు పెద్దల సభలోకి యువ నాయకుని ప్రవేశం జరుగుతోంది . విద్యార్థి నాయకుడిగా రంగ ప్రవేశం చేసిన అద్దంకి దయాకర్ ఎస్సీల్లో ఏబిసిడి వర్గీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో స్వర్గీయ పివి రావు వెంట పనిచేశారు . పివి రావు ఆకస్మికంగా మృతి చెందడంతో మాల మహానాడు విడిపోయింది జాతీయ మాల మహానాడు కమిటీ ఏర్పాటు చేసుకొని పనిచేశారు . మరోవైపు తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషిస్తూ జేఏసీ వైస్ చైర్మన్ గా పని చేశారు. 2014లో కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు పార్టీలో చేరారు . నల్గొండ జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం నుండి 2014, 2018 లో రెండు పర్యాయాలు పోటీ చేసి స్వల్ప మెజార్టీతో ఓడిపోయారు. కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా కొనసాగుతూ నేటి ముఖ్యమంత్రి నాటి కాంగ్రెస్ పార్టీ తెలంగాణ అధ్యక్షులు రేవంత్ రెడ్డికి సన్నిహితంగా మెదిలారు. మునుగోడు శాసనసభ్యులుగా ఉన్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రాజీనామా చేయడంతో ఏర్పడ్డ ఉప ఎన్నికల సందర్భంగా జరిగిన ఒక సమావేశంలో కార్యకర్తలనుంచి వచ్చిన ఒత్తిడితో కోమటిరెడ్డి బ్రదర్స్ పై మాట జారారు . ఆనాటి నుండి నేడు ఎమ్మెల్సీగా ఎన్నికయినాటి వరకు అవమానాలు భరిస్తూ వచ్చారు . కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉన్నతమైన రాజకీయ పదవిలో ఉంటారని రాజకీయ పరిశీలకులు భావించిన . ఆయన ఒక సామాజిక వర్గం అనేక పర్యాయాలు అడ్డు తగిలినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతుంది. గత సంవత్సరం క్రితమే శాసనమండలి సభ్యునిగా ఎంపికైతున్నారని ప్రకటనలు వచ్చిన ఆ అవకాశం ప్రస్తుత పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ కు దక్కింది. ఎన్నిసార్లు చర్చలో పాల్గొన్న తనకు మరో ఉన్నతమైన పది వస్తుందని నిరాశ పడకుండా సమర్ధించుకుంటూ వచ్చారు . చిట్టా చివరిగా అనేక రకాల ఒత్తిళు సమీకరణలో భాగంగా అధిష్టానం అద్దంకి దయాకర్ కు శాసనమండలి సభ్యునిగా ఎంపిక చేసింది . దీంతో రెండు రోజుల క్రితం నామినేషన్లు వేసిన అద్దంకి దయాకర్ కు పోటీ నామినేషన్ లేకపోవడంతో గురువారం శాసన సభ్యుల కోటాలో శాసనమండలి సభ్యునిగా ఎంపికైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీధర్ బాబు, ఉత్తంకుమార్ రెడ్డి ,మరో శాసనమండలి సభ్యురాలుగా ఎంపికైన సినీ నటి విజయశాంతి , తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామిల్ , ఇతర నాయకులు అధికారులు అభిమానులు పాల్గొన్నారు

# ఈసిఐఎల్ గ్రౌండ్‌లో వాకర్స్‌కు అనుమతికి సిఎండి సానుకూలం

- ఎంపీ ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో ఈసీఐఎల్ సిఎండిని కలిసిన వాకర్స్ అసోసియేషన్ సభ్యులు





**మల్కాజిగిరి మార్చి 13,(నవభూమి న్యూస్):** ఈసీఐఎల్ గ్రౌండ్ లో వాకింగ్ నడక కోసం అవకాశం కల్పించాలని కోరుతూ మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి లతో కలిసి వాకర్స్ అసోసియేషన్ సభ్యులు గురువారం ఈసీఐఎల్ అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ వద్ద సిఎండి అనురాగ్ కుమార్ ను కలిసి విజ్ఞాపన పత్రం సమర్పించడం జరిగింది. ఈసీఐఎల్ ప్రాంగణంలో నడకకు ఈసీఐఎల్ కంపెనీ యాజమాన్యం అనుమతి నిరాకరించడంతో చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ ప్రతినిధులు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దృష్టికి సమస్యను తీసుకువెళ్లి వాకర్స్కు అనుమతి సమస్యకు పరిష్కారం చూపాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కాంటేకర్ రవీందర్,పోతగాని రాజు గౌడ్, అంజి, వెంకట్, వెంకట్ రెడ్డి, సంజయ్, మోహన్ రెడ్డి, సారంగ,నాయకులు మర్రి మోహన్ రెడ్డి నేమూరి మహేష్ గౌడ్, కనుకుల రజినీకాంత్ రెడ్డి, శ్రీశైలం, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్టేజ్ ఎక్స్‌క్లూజివ్ షోరూంను ప్రారంభించిన మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు





**అల్వాల్, నవభూమి ప్రతినిధి , మార్చ్ 14:** ఓల్డ్ ఆల్వాల్ లో రత్నదీప్ దగ్గర రెండవ ప్రెస్టేజ్ ఎక్స్ క్లూజివ్ ఔట్లెట్ ప్రారంభించిన మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకుడు మైనంపల్లి హనుమంతరావు. నిర్వాహకులు ఉమా మాధవరెడ్డి. ప్రెస్టేజ్ సంబంధించిన అన్ని ప్రోడక్టు పైన 35 శాతం పై ఎక్స్ఛేంజ్ ఆఫర్ ఉంది అని తెలియపరిచారు. మన్నిక తో కూడిన వస్తువులను అందుబాటులో ఉంటాయని రాయితీ కూడా ఉంటుంది. ఈ కార్యక్రమంలో ప్రెస్టేజ్ కంపెనీ కు సంబంధించిన అధికారులు రాజన్ ,సనందన్ ,ఈశ్వర్ స్థానిక నాయకులు నిమ్మ అశోక్ రెడ్డి, రాజసింహారెడ్డి, నాగేశ్వరరావు, బలవంత రెడ్డి, కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## నిజాంపేట్‌లో కామదహన కార్యక్రమం

**కుత్బుల్లాపూర్ - మార్చి 13:(నవభూమి ప్రతినిధి)** హోలీ పండుగ సందర్భంగా ఈరోజు సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి ,నిజాంపేట్ గ్రామ పెద్దలు,ఆయా సామాజిక వర్గ సభ్యులు,నిజాంపేట్ గ్రామస్థులతో కలిసి నిజాంపేట్ గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద నిర్వహించిన పూజా కార్యక్రమం మరియు కాముడి దహనం కార్యక్రమంలో పాల్గొని,గ్రామ ప్రజలకు,కార్పొరేషన్ ప్రజలకు, ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు,నిజాంపేట్ గ్రామ పెద్దలు, గ్రామస్తులు,ఆయా సామాజిక వర్గ సభ్యులు,సీనియర్ నాయకులు, యువ నాయకులు, ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు





# మచ్చ బొల్లారంలోని డంపింగ్ యార్డ్ తరలించాలి

■ జేపీసీ నాయకుల విజ్ఞప్తి





**అల్వాల్ , నవభూమి ప్రతినిధి ,మార్చ్ 14 :** మచ్చ బొల్లారంలోని హిందూ స్మశాన వాటిక ఖాళీ స్థలంలో ఏర్పాటుచేసిన మున్సిపల్ చెత్త డంపింగ్ వల్ల స్థానిక కాలనీవాసులు ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని జేఏసీ నాయకులు చెప్పారు . గురువారం మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి, అల్వాల్ తహసిల్దార్ అశోక్ కుమార్లకు వినతిపత్రం సమర్పించారు . తాత్కాలికంగా ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ వల్ల స్థానిక బస్తీ కాలనీవాసులకు వాతావరణ కాలుష్యంతో పాటు దుర్వాసనతో ప్రజలు అనేక రకాల జబ్బులకు గురవుతున్నారని సంబంధిత డంపింగ్ యార్డ్ ను వెంటనే తరలించాలని విజ్ఞప్తి చేశారు. జేఏసీ ఆధ్వర్యంలో హిందూ స్మశాన వాటికలో అక్రమంగా చెత్తను డంపు చేస్తున్న విషయంపై అక్రమ కట్టడాన్ని తాసిల్దార్ అశోక్ దృష్టికి తీసుకుపోవడము, వారు దానిపై తక్షణం స్పందించి సంబంధిత అధికారులకు సత్వరమే నిల్పువేయాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షులు- ఉదయ్ ప్రకాష్, జనరల్ సెక్రెటరీ - సుధాకర్ పడాల, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు డోలి రమేష్,వీరేందర్, అమరేందర్ రెడ్డి, దయాసాగర్ రావు, పుష్పలత, కనకయ్య పాల్గొన్నారు.

**శాసనసభ్యుడు మరి రాజశేఖర్ రెడ్డికి మెమొరడం సమర్పణ**

జేఏసీ మచ్చ బొల్లారం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి ని ,మచ్చ బొల్లారం 133 డివిజన్లోని హిందూ స్మశాన వాటికలో అక్రమంగా డంపు మరియు అక్రమం నిర్మాణమునకు సంబంధించి వారి దృష్టికి తీసుకుపోవడం, దానికి వారు స్పందించి రెవెన్యూ అధికారులకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించడం జరిగింది మరియు ఈ వచ్చే ఆదివారం హిందూ స్మశాన వాటికను సందర్శిస్తానని చెప్పారు ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షులు ఉదయ్ ప్రకాష్ ,సెక్రటరీ సుధాకర్ పడాల, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు డోలి రమేష్ ,తోట అమరేందర్ రెడ్డి, వీరేందర్, రాజశేఖర్ రెడ్డి, దయాసాగర్ రావు, పుష్పలత , దిలీప్ ,శ్రీనివాస్ రెడ్డి, నరేష్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ యూనివర్సిటీకి ఈశ్వరీబాయి పేరు పెట్టాలి

■ మాల పొలిటికల్ జేఏసీ చైర్మన్, అంసా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, డా. మంచాల లింగస్వామి



**హైదరాబాద్ 13 మార్చి (నవభూమి):** నిజామాబాద్ జిల్లాలోని తెలంగాణ విశ్వవిద్యాలయానికి, తెలంగాణ పోరాట యోధురాలు జె. ఈశ్వరీ బాయి పేరు పెట్టి "ఈశ్వరీ బాయి తెలంగాణ విశ్వవిద్యాలయం" గా మార్చాలని డిమాండు చేస్తూ ఉస్మానియా యూనివర్సిటీలో ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ (అంసా), అంబేద్కర్ స్టూడెంట్స్ అసోసియేషన్, ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం, పూలే అంబేద్కర్ యూత్ అసోసియేషన్, తెలంగాణ మాల పొలిటికల్ జేఏసీ పత్రిక ప్రకటన విడుదల చేశాయి. ఈ సందర్భంగా అంసా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ మాల పొలిటికల్ జేఏసీ చైర్మన్ డా. మంచాల లింగస్వామి మాట్లాడుతూ "ఈశ్వరీ బాయి గొప్పతనాన్ని గుర్తించి నిజామాబాద్ జిల్లాలోని తెలంగాణ విశ్వవిద్యాలయానికి ఈశ్వరీ బాయి పేరు పెట్టాలనే ప్రతిపాదన తీసుకొచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు. బాబాసాహెబ్ డా. బి. ఆర్. అంబేద్కర్, మహాత్మా జ్యోతీరావు పూలేల అడుగుజాడల్లో నడుస్తూ దళితులు, బడుగు బలహీన వర్గాలు, మహిళలు, కార్మికులు, రైతులు, దినసరి కూలీలు, సబ్బండ వర్గాల యొక్క హక్కులు, అవకాశాలు, ఆత్మగౌరవం కోసం అవిశ్రాంతంగా పోరాడి నిజామాబాద్ జిల్లాకు చెందిన ఎల్లారెడ్డి నియోజకవర్గం నుండి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన గొప్ప మహిళ ఈశ్వరీ బాయి. ఎమ్మెల్యేగా, తెలంగాణ ప్రజా సమితి వైస్ ప్రెసిడెంటుగా ఒకవైపు అసెంబ్లీలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై తన గళాన్ని విప్పుతూ, మరోవైపు క్షేత్ర స్థాయిలో ప్రజలను చైతన్యం చేస్తూ వీరోచితంగా వీరోచితంగా పోరాడి అమె జైలుపాలు కుడా అయ్యారు. మహిళలు ఇంట్లో నుండి బయట సమాజంలోకి రాని ఆరోజుల్లోనే సామజిక ఉద్యమకారిణిగా తెలంగాణ కోసం తెగించి కొట్లాడిన ఈశ్వరీ బాయి గారి పేరును తెలంగాణ విశ్వవిద్యాలయంకు పెట్టి జె. ఈశ్వరీ బాయి తెలంగాణ విశ్వవిద్యాలయంగా మార్చడం సముచితంగా ఉంటుంది. ఒక నిఖార్సైన తెలంగాణ ఉద్యమకారిణిని గౌరవించినందుకు తెలంగాణ విశ్వవిద్యాలయ ప్రతిష్ట కూడా పెరుగుతుంది. కాబట్టి తెలంగాణ ప్రభుత్వం, తెలంగాణ ఉన్నత విద్యామండలి, తెలంగాణ విశ్వవిద్యాలయం తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని " అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు గాజుల ప్రభాకర్, రవీందర్ నాయక్, రాజు గౌడ్, రాహుల్ మద్నూర్, సురేష్, ఆదర్శ్ మౌర్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు

### - పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి13:** శేరిలింగంపల్లి నియోజకవర్గ సమస్త ప్రజలకు, కార్పొరేటర్లకు, ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు, కాలనీల అసోసియేషన్ సభ్యులకు, కాలనీల వాసులకు, పాత్రికేయ మిత్రులకు పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రకృతి అనేక రంగులతో సింగారించుకునే సమయమే వసంతోత్సవం హోలీ పర్వదినం అని పేర్కొన్నారు. హోలీ మన జీవితాలలో ఆనంద పరిమళాలను, సుఖ, శాంతి, సౌభాగ్య విజయాలను నింపాలని మనసారా కోరుకుంటున్నానని అన్నారు. హోలీ పర్వదినం రంగుల వెదజల్లిక అని, సహజ సిద్ధ రంగులను వాడుతూ, అన్ని రకాల జాగ్రతలు పాటిస్తూ కుటుంబ సభ్యుల మధ్య సుఖ సంతోషాలతో హోలీ పండుగను జరుపుకోవాలని ప్రజలకు ఎమ్మెల్యే గాంధీ తెలియచేశారు.

## వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజెఐ) జిల్లా కన్వీనర్‌గా బచిమంచి రమేష్ (జెమిని రమేష్)

**ఖమ్మం మార్చి 13 నవభూమి ప్రతినిధి:** జర్నలిస్టుల సంక్షేమే లక్ష్యంగా పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాణా ప్రతాప్, ప్రధాన కార్యదర్శి ఆర్. శ్రీనివాస్‌ల సూచన మేరకు రాష్ట్ర ఉపాధ్యక్షుడు అనిల్ దేశాయ్, సంఘం నాయకులు నారా సుబ్రహ్మన్యేశ్వర్ రావు (ఎన్.ఎస్.రావు) ఖమ్మం జిల్లా అడహక్ కమిటీని ప్రకటించారు. బుధవారం సాయంత్రం ఖమ్మం పట్టణంలోని కృష్ణా ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సంఘ సమావేశంలో వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా ఖమ్మం అడహక్ కమిటీ కన్వీనర్‌గా బాచిమంచి రమేష్ (జెమిని రమేష్), కో కన్వీనర్ లుగా గడల నరసింహరావు, దొబ్బల శ్రీధర్, కుమార్, అప్పా వంశీకృష్ణలను ప్రకటించారు. ఈ సమావేశంలో అనీల్ దేశాయ్, ఎన్.ఎస్.రావులు మాట్లాడుతూ సంఘం నిర్మాణం, జర్నలిస్టుల సమస్యలు, ఇళ్ళ స్థలాలు, ఆరోగ్య భద్రత, సంఘ సభ్యత్వాల నమోదు అంశాలు వివరించారు. ప్రతిభావంతులైన జర్నలిస్టులను ప్రోత్స హించేందుకు జాతీయ స్థాయిలో ఉత్తమ జర్నలిస్ట్ ల అవార్డు లను ఎంపికచేసి జర్నలిజం విలువలను పెంచే యోచనలో సంఘం ఉందన్నారు. జర్నలిస్టుల సంక్షేమ కోసం కృషి చేస్తుందన్నారు. జర్నలిస్టుల హక్కులు పరిరక్షించేందుకు జాతీయ స్థాయిలో సంఘం పనిచేస్తుందన్నారు.

# ఆస్తి కోసం అమ్మను హత్య చేసిన కసాయి కొడుకు

### శంషాబాద్ పరిధిలో రాళ్లగూడలో కొడుకు ఘాతుకం



**రాజేంద్రనగర్ నవభూమి ప్రతినిధి-** ఆస్తి కోసం కన్నతల్లి ని కొడుకు దారుణంగా హత్య చేశాడు ఈ సంఘటన శంషాబాద్ ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాళ్లగూడలో జరిగింది రాల్లగూడ రాఘవేంద్ర కాలనీలో రాచమల్ల చంద్రకళ ఇద్దరు కొడుకులు కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటుంది పెద్ద కొడుకు రాచమల్ల ప్రకాష్ మద్యానికి బానిసగా మారి ప్రతిరోజు తల్లిని హింసిస్తున్నాడు గతంలో కూడా రెండుసార్లు మూడోసార్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కౌన్సిలింగ్ ఇచ్చి పోలీసులు వదిలినట్లు తెలుస్తుంది ఈ కార్యక్రమంలో నిన్న రాత్రి ఇంటి ఆస్తి పత్రాలు ఇవ్వాలంటూ మధ్యమధ్యలో గ్యాస్ సిలిండర్ తలపై వేశాడు 3వ గాయాలకు పాలైన చంద్రకళ చనిపోయింది. చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న కాలనీవాసులు సంఘటన స్థలానికి చేరుకొని పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని ప్రకాష్ ను విచారణ జరిపారు

# కళాసేవర్ పురస్కార గ్రహీత వడ్లకొండ వెంకట్ రావు




**ఖైరతాబాద్ మార్చి 13 (నవభూమి ప్రతినిధి)-** మారుతి కళావేదిక త్యాగరాయ గానసభ చిక్కడపల్లి నందు మధుర గల గాన ప్రవీనా ప్రోగ్రాగ్రం నిర్వహణ ఆర్గనైజ్డ్ వి ప్రదీప్ చంద్ర ప్రెసిడెంట్ సింగర్ అవార్డు గ్రహీతలకు అవార్డ్స్ ప్రదానం చేశారు అవార్డు గ్రహీతలు పి ఎల్ ఎన్ చార్యులు, చీహెచ్ నారాయణరావు,వేంపతి వెంకటేశ్వర్లు,పి కే కాశప్ ,కోటారు రమణారావు, చంద్ర,శశిరేఖ, నిషిక, అనురాధ, హరి చంద్ర, అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలిపారు.ప్రముఖ వక్తలు ప్రదీప్ చంద్ర ఈవెంట్స్ ప్రజెంట్స్ ఆన్ ది ఒకేషన్ ఆఫ్ 90 త్ బర్త్డే ఆఫ్ మై ఫాదర్ డా. వి రామదాసు మూర్తి చీఫ్ గెస్ట్ సి హెచ్ త్రినాధరావు వారు కార్యక్రమం నిర్వహణ

# గౌతమ నగర్ డివిజన్ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే

### చొరవతో కోటి రూపాయల కేటాయింపు

**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి చొరవ తీసుకుని కోటి రూపాయల నిధులను మంజూరు చేయించారని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ సునీత రాము యాదవ్ పేర్కొన్నారు. గురువారం ఎమ్మెల్యేను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాము యాదవ్, బైరు అనిల్, నర్సింగ్ రావు, కిట్టు, మర్రి శీను పాల్గొన్నారు



# లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్, ఓక్‌వుడ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో హోలీ సంబరాలు

- ఆనందోత్సాహాలతో జరిపిన విద్యార్థులు ఉపాధ్యాయులు








**హైదరాబాద్, నవభూమి మార్చి 13, 2025:** లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ దిల్‌సుఖ్‌నగర్ మరియు బోడుప్పల్ బ్రాంచ్‌లు, అలాగే ఓక్‌వుడ్ ఇంటర్నేషనల్ స్కూల్ ( బ్రాంచ్) విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు రంగుల పండుగ హోలీని ఎంతో ఉత్సాహంగా మరియు ఆనందంగా జరుపుకున్నారు. సహజ రంగులను ఉపయోగించడం ద్వారా భద్రతను మరియు పర్యావరణ పరిరక్షణను ఉద్దేశ్యంగా ఉంచుకుని ఈ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. పాఠశాల ప్రాంగణాలు విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల నవ్వులతో, ఆనందంతో మార్మోగిపోయాయి. విద్యార్థులు ఒకరినొకరు రంగులతో అలంకరించుకోవడం, ఉత్సాహపూరిత సంగీతానికి నృత్యం చేయడం, పండుగ ఆత్మను ఆస్వాదించడం వీక్షించదగిన విషయం. ఈ కార్యక్రమం సౌహార్ద్రం, ఐక్యత మరియు భారతదేశ సంప్రదాయ విలువలను పెంపొందించడాన్ని లక్ష్యంగా ఉంచుకుంది.




ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం తల్లిదండ్రులందరికీ హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. “హోలీ వంటి పండుగలు మనలో ఐక్యతను, సంతోషాన్ని మరియు స్నేహాన్ని పెంపొందిస్తాయి. మన విద్యార్థులు మరియు బోధన సిబ్బంది ఇంత ఉత్సాహంతో హోలీని జరుపుకోవడం మాందరికీ ఆనందాన్ని కలిగిస్తోంది,” అని పాఠశాల ప్రతినిధి తెలిపారు. విద్యార్థుల భద్రతను మరియు పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని సహజ రంగుల ఉపయోగాన్ని ప్రోత్సహించడం పట్ల యాజమాన్యం ప్రత్యేకంగా దృష్టి సారించింది. హోలీ వేడుకలు స్వీట్లు మరియు తీపి పదార్థాల విందుతో ముగించబడ్డాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ ఆనందంతో, మంచి జ్ఞాపకాలను మోసుకుంటూ ఇంటికి వెళ్లారు.

**అందరికీ హోలీ శుభాకాంక్షలు తెలియజేసింది లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్, ఓక్‌వుడ్ ఇంటర్నేషనల్ స్కూల్.**

# ప్రజలకు పోలీస్ స్టేషన్ పరిధి గురించి అవగాహన కల్పించడం చాలా ముఖ్యం

- బాలానగర్ ఏసీపీ హనుమంతరావు
- బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సరిహద్దు బోర్డులు ఏర్పాటు చేసిన పోలీస్ అధికారులు
- సరిహద్దు బోర్డులతో తమ సమస్యలను సంబంధిత పోలీస్ స్టేషన్‌లో పరిష్కరించుకునే అవకాశం



**కూకట్‌పల్లి, మార్చి 13, (నవభూమి ప్రతినిధి) :** ప్రజలకు పోలీస్ స్టేషన్ పరిధి గురించి అవగాహన కల్పించడం చాలా ముఖ్యమని బాలానగర్ ఏసీపీ హనుమంతరావు అన్నారు. బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజల సౌకర్యార్థం సరిహద్దు బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయనతో పాటు బాలానగర్ సిఐ నరసింహ రాజు లు పాల్గొని ఐడిపిఎల్ కూడలిలో ఈ బోర్డులను ప్రజల అవసరార్థం ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలానగర్ ఏసీపీ హనుమంతరావు మాట్లాడుతూ బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నివసించే ప్రజల సౌకర్యార్థం, స్థానికులకు పోలీస్ స్టేషన్ సరిహద్దుల గురించి అవగాహన కల్పించాలనే సదుద్దేశంతో ఈ బొర్డులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏసీపీ హనుమంతరావు మాట్లాడుతూ ఈ బోర్డుల ఏర్పాటుతో ప్రజలకు తమ ప్రాంతం ఏ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుందో తెలుస్తుందన్నారు. దీనివల్ల వారు తమ సమస్యలను సంబంధిత పోలీస్ స్టేషన్ లో త్వరితగతిన పరిష్కరించుకోవచ్చని అన్నారు. సిఐ నరసింహరాజు మాట్లాడుతూ ప్రజలకు పోలీసులకు మధ్య సంబంధాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. ఈ బోర్డులపై పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన ప్రాంతాలు, వీధులు, కూడళ్ల వివరాలతో పాటు పోలీస్ స్టేషన్, అధికారుల ఫోన్ నెంబర్లు సమకూర్చమన్నారు. ఈ బోర్డులు ప్రజలకు చాలా ఉపయోగకరంగా ఉంటాయని స్థానికులు తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజలు, వ్యాపారులు, ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు రాంనారాయణ, సరళ, ఏఎస్ఐ ప్రభాకర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# 100 ఫీట్ రోడ్డు తక్షణమే ప్రారంభించాలంటూ ధర్నా



**కుత్బుల్లాపూర్ - మార్చి12, (నవభూమి న్యూస్) :** మల్లంపేట్ ఔటర్ ఎగ్జిట్ నుంచి బాచుపల్లి వరకు 100 ఫీట్ రోడ్డు తక్షణమే ప్రారంభించాలని బాచుపల్లి రెడ్డి ల్యాబ్, ప్రణీత్ ఆంటీల నుంచి మల్లంపేట ఔటర్ రింగ్ రోడ్డు వరకు మాస్టర్ ప్లాన్ రోడ్డు ఓల్డ్ హైదరాబాదు రోడ్డుని పునరుద్ధరించాలని బిజెపి నాయకులు ఆంజనేయులు ఆధ్వర్యంలో మల్లంపేట గ్రామంలో ధర్నా చేశారు

# సుల్తాన్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు వేసి ప్రారంభించిన మాజీ సర్పంచ్ దండు ఇస్తారి



**రాజేంద్రనగర్ నవభూమి ప్రతినిధి-** రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మండలం సుల్తాన్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ గృహకల్ప పథకం లో భాగంగా గురువారం నాడు సుల్తాన్ పల్లి గ్రామం మాజీ సర్పంచ్ దండు ఇస్తారి ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు వేసి ప్రారంభోత్సవం చేశారు సుల్తాన్ పల్లి గ్రామానికి చెందిన కల్లే ఎర్రమ్మ, మేకల కొమరమ్మ, సాఫియా బేగం ఇళ్లకు ముగ్గు వేసి ప్రారంభోత్సవాన్ని చేశారు ఈ సందర్భంగా దండు ఇస్తారి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనేక సంక్షేమ పథకాలు పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరుస్తున్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సుల్తాన్ పల్లి గ్రామానికి చెందిన ఎల్గని ప్రభాకర్ గౌడ్, మల్లికార్జున్, ఎల్గని యాదయ్య గౌడ్, శివ గౌడ్ , మల్కారాజ్,కృష్ణ,మేకల శ్రీశైలం, హరిచందర్,కల్లే కుమార్, కారోబార్ బాలరాజ్ గ్రామస్తులు పాల్గొన్నారు

# దుండిగల్ మునిసిపల్ పరిధిలో హైడ్రా కమీషనర్ రంగనాథ్ పర్యటన



**కుత్బుల్లాపూర్ - మార్చి 13:(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ మునిసిపల్ పరిధి బహదూర్ పల్లి లోని బాబా ఖాన్ చెరువు నీటి పారుదల కు అడ్డుగా అలుగు పారకుండా నాలా ను ఆక్రమించి ప్రైమ్ఆర్క్ గృహ సముదాయం నిర్మించారని ఆరోపిస్తూ కోర్టు ను ఆశ్రయించిన రైతులు.. కోర్ట్ ఆదేశాలు మేరకు ఈ రోజు హైడ్రా కమీషనర్ , మునిసిపల్ రెవెన్యూ అధికారులు మరియు ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు.అనంతరం భాదితులతో మాట్లాడుతూ చెరువు నీటి పారుదల సక్రమంగా పారుతూ నాలా పునః నిర్మాణం కొసం గ్రామస్థులు ,బిల్డర్స్ అధికారులకుకు సహకరిస్తూ మీరు అందరూ మాట్లాడుకొని ఈ సమస్య పరిష్కరికొండి లేదంటే హైడ్రా నియమ నిబంధనలు ప్రకారం కఠిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు



# అల్వాల్ డివిజన్లో నీటి మురుగు నీరు సమస్య పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలి

## అధికారులను కోరిన కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి



**అల్వాల్, నవభూమి ప్రతినిధి ,మార్చి 14 :** మల్కాజ్గిరి నియోజకవర్గం పరిధిలోని అల్వాల్ డివిజన్ పరిధిలో మంచినీటి సరఫరా మరియు డ్రైనేజీ మురుగునీటి సమస్య దక్షిణమే పరిష్కరించాలని అల్వాల్ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి కోరారు . బుధవారం మల్కాజ్గిరి లో నిన్న వాటర్ వర్క్స్ మరియు శివరాజ్ బోర్డ్ జనరల్ మేనేజర్ కృష్ణమాచారి మరియు రమేష్ అధికారులతో సమావేశం అయ్యారు . ముందుగా సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కోరడంతో ఆయన సూచన మేరకు చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి కార్పొరేటర్ అధికారులతో సమావేశం అయ్యారు . తాగునీటి సమస్యతో పాటు డ్రైనేజీ మురికినీటి డిసిల్టింగ్ కార్యక్రమాలు తక్షణమే ముమ్మరం చేయాలని ఆమె అధికారులను కోరారు . సమావేశంలో అరుణ్, శోభన్ , జావేద్ లు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ మాధవరం రోజా దేవి



**కూకట్‌పల్లి, మార్చి 13, నవభూమి ప్రతినిధి:** ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదినాన్ని పురస్కరించుకొని వివేకానందానగర్ కార్పోరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.సందర్భంగా గురువారం వారి నివాసంలో రోజాదేవి రంగారావు డివిజన్ మహిళా నాయకురాలతో కలిసి పూల మొక్కను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# కారు భీభత్సం - పలువురికి గాయాలు






**కుత్బుల్లాపూర్ - మార్చి 13:(నవభూమి ప్రతినిధి )** మూడు పోలీస్ స్టేషన్ ల పరిధిలో కార్ బీబ్సవం జగద్గుగిరిగుట్ట ట్ట అవుట్ పోస్ట్ రోడ్డు లో ప్రయాణికులను కార్ తో డి కొట్టి ఆపకుండా వచ్చి, జీడిమెట్ల పిఎస్ పరిధిలో షాపూర్ నగర్ లో మరి కొంతమంది ని ఢి కొట్టిన అదే కార్. పలువురికి గాయాలు. దీంతో కార్ ను వెంబడించి రాళ్ళ తో కొట్టిన కార్ ఆపకుండా పోవటం తో స్పందించిన జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసులు చాక చక్యంగా వ్యవహరించిన ట్రాఫిక్ ఎస్ఐ సందీప్ ట్రాఫిక్ సిగ్నల్ నిలిపి వేసి కార్ ను ఆపి పట్టుకున్నారు. కార్ నడిపే వ్యక్తి ఫుల్ గా మద్యం తాగి ఉండటం అతన్ని ప్రయాణికులు చితక బాదరు. దీంతో సూరారం పోలీసులు అతన్ని అదుపులో కి తీసుకున్నారు

# 22న చెన్నైలో జరిగే సదస్సుకు కేటీఆర్‌కు ఆహ్వానం

## నియోజకవర్గాల పునర్విభజనకు వ్యతిరేకం 22న చెన్నైలో నిర్వహించే సదస్సుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఆహ్వానం



**హైదరాబాద్, మార్చి12, (నవభూమి న్యూస్) :** నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు కలిగే నష్టాలపై మార్చి 22న చెన్నైలో నిర్వహించే సదస్సుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని ఆహ్వానించడానికి హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ కు డీఎంకే పార్టీ ప్రతినిధి బృందం. తమిళనాడు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణ,నీటి సరఫరాల మంత్రి శ్రీ కె.ఎన్. నెహ్రూ, రాజ్యసభ ఎంపీ శ్రీ ఎన్.ఆర్. ఎలాంగో ని సాదరంగా ఆహ్వానించిన కేటీఆర్, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయ కార్యదర్శి రావుల చంద్రశేఖర్ రెడ్డి. ఈ సమావేశంలో శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనా చారి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎంపీ దామోదర్‌రావు తదితరులు పాల్గొన్నారు

# సిసి రోడ్డు వేసినందుకు కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి అభినందనలు





**కుత్బుల్లాపూర్ - మార్చి12, (నవభూమి న్యూస్) :** నియోజకవర్గం సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలని బస్టాండ్ చౌరస్తా నుండి దయానందనగర్ వెళ్లే మార్గంలో నూతనంగా సిసి రోడ్డు వేసినందుకు ఎమ్మెల్యే కె.పి వివేకానందకు, స్థానిక కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డికి, సంబంధిత అధికారులకు బస్తీ వాసులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ గత 4 సంవత్సరాలు నుండి ఈ రోడ్డు వేయడానికి కొంతమంది అడ్డంకులు సృష్టించారని. ఎట్టకేలకు నాయకుల చొరవతో అధికారుల సహకారంతో సిసి రోడ్డును ఏర్పాటు చేసుకోవడంజరిగిందని జైశ్రీరామ్ నగర్, దయానందనగర్, పాండుబస్తీ, సంతోష్ నగర్, రావుల స్వామి నగర్ తదితర బస్తీ వాసులు హర్షం వ్యక్తంచేశారు. రోడ్డు ఏర్పాటు విషయంలో స్థానికులందరూ ఐకమత్యంగా ఉండిడి సీసీ రోడ్డును ఏవిధంగా ఐతేసాధించుకున్నామో. అదేవిధంగా అందరూ ఐకమత్యంగా ఉంటూ అండర్ గ్రౌండ్ సమస్య ను కూడా పరిష్కరించుకోవాలని బస్తీ నాయకులు ఆశాభావం వ్యక్తంచేశారు.

# రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్‌లో ఘనంగా 'హెూలీ' వేడుకలు

**ఖమ్మం మార్చి 13 నవభూమి ప్రతినిధి:** రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్‌లో చిన్నారులు హెూలీ వేడుకలలో పాల్గొని తమ స్నేహితులు, ఉపాధ్యాయులకు రంగులను చల్లుతూ ఒకరికి ఒకరు హెూలి శుభాకాంక్షలు తెలుపుకుంటూ తమ స్వచ్ఛమైన మనస్సుతో ఆనందతన్మయత్వం చెందుతూ చిన్నారులు చిరునవ్వులను చిందిస్తూ రంగేళిని ఎంతో ఉత్సాహంగా కేరింతలతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమములో స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు పాల్గొని మాట్లాడుతూ హెూలీ పండుగను కాముని దహనం అని కూడా అంటారని హెూలి పండుగ దేశంలో అత్యంత వేడుకగా జరుపుకునే పండుగలలో ఇది ఒకటి అంటూ.

# విద్యా రంగానికి 15 శాతం నిధులు కేటాయించాలి

### జెఎన్‌టియుహెచ్ బంజారా విద్యార్థి సంఘం అధ్యక్షులు ధరావత్ వినోద్ నాయక్



**కూకట్‌పల్లి, మార్చి 13, నవభూమి ప్రతినిధి:** వచ్చే ఆర్థిక సంవత్సరానికి ప్రవేశ పెట్టబోయే రాష్ట్ర బడ్జెట్లో విద్యా రంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని జేఎన్టీయూ హెచ్ బంజారా విద్యార్థి సంఘం అధ్యక్షుడు ధరావత్ వినోద్ నాయక్ రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న ఫీ రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఖాళీగా ఉన్న బోధనా సిబ్బందిని వెంటనే భర్తీ చేయాలని, విశ్వవిద్యాలయాల బడ్జెట్ మేరకు బ్లాక్ గ్రాంట్ కేటాయించాలని ధరావత్ వినోద్ నాయక్ సూచించారు.

రాజేశ్వరి వృద్దుల అనాథ ఆశ్రమంలో మహిళ దినోత్సవ వేడుకలు

# స్వచ్ఛంద సంస్థతో కలిసి పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్వారి శశిధర్



**కూకట్‌పల్లి, మార్చి 13, (నవభూమి ప్రతినిధి) :** అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని రాజేశ్వరి వృద్దుల అనాథ ఆశ్రమంలో శక్తి దా పవర్ అఫ్ ఉమెన్స్ (ఎంపవరింగ్ యూత్, ఉమెన్ విత్ ఎడ్యుకేషన్) వారి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆల్విన్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్వారి శశిధర్ పాల్గొని వృధా ఆశ్రమంలో అందరితో కలిసి కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శక్తి దా పవర్ అఫ్ ఉమెన్స్ ప్రతినిధులతో ఆయన పండ్లు, బిస్కెట్స్,రైస్ బాగ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో దుర్గ, సుజాత, వెంకట్ లక్ష్మి, రాధికా, శాంతి, లావణ్య, అపర్ణ, నైమ, యాదమ్మా, నిరూప, మీనా, శాంతబాయ్, ఉష, బాబ్జి, నర్సింహా, రాజన్న, సతీష్, అర్జున్, రామన్న, వీరేష్, టీం పట్వారీ తదితరులు పాల్గొన్నారు.

# కూకట్ పల్లి జోనల్ కమిషనర్‌ను కలిసిన కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు వినతి

### అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని వినతి

**కూకట్‌పల్లి, మార్చి 13, (నవభూమి ప్రతినిధి) :** శేరిలింగంపల్లి నియోజక వర్గం వివేకానంద నగర్ డివిజన్‌లోని పలు ప్రాంతాలలో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ని కలిశారు. తోటి కార్పొరేటర్లతో కలిసి గురువారం ఆమె వినతి పత్రం అందజేశారు. దీంతో జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి ఏవైతే అత్యవసరంగా అవసరమో వాటికి నిధులు ఇస్తామని హామీ ఇచ్చారు



# బీఆర్ఎస్, కేసీఆర్‌పై నిప్పులు చెరిగిన సీఎం రేవంత్

**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రావాల్సింది తెలంగాణ అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి కాదని, చర్చకు అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. చర్చకు రాకుండా గవర్నర్ ప్రసంగానికి వస్తే అర్థం ఏంటని ప్రశ్నించారు. కేసీఆర్ వ్యవహార శైలిని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని చెప్పుకొచ్చారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు.

ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కేసీఆర్ ఒక్క పాలసీ తేలేదన్నారు. తెలంగాణలో తాను చేసినన్ని పాలసీలు ఎవ్వరూ చేయలేదని పేర్కొన్నారు. నిరుద్యోగాన్ని 8.8 నుంచి 6.1 శాతానికి తగ్గించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ అధికారం చేపట్టి నాటి నుంచి రూ.2.2 లక్షల కోట్ల పెట్టుబడులను తెలంగాణకి తెచ్చినట్లు వెల్లడించారు. పన్ను వసూళ్లలోనూ తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉందంటూ రేవంత్ తెలిపారు. రైతుల పొలాలు ఎండిపోతుంటే, టన్నెల్‌లో ప్రాణాలు పోతుంటే, ప్రజలు కష్టాల్లో ఉంటే బీఆర్ఎస్ నేత లు డ్యాన్సులు వేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గాంధీ కుటుంబంతో తనకు మంచి అనుబంధం ఉందని, ఫొటో లు దిగి చూపించాల్సిన అవసరం లేదంటూ సీఎం రేవంత్ అన్నారు. తానేవరూ తెలికుండానే పీసీసీ, ముఖ్యమంత్రిగా అవకాశం కల్పించారా? అంటూ ప్రతిపక్షాలను ప్రశ్నించా రు. గాంధీ కుటుంబంతో తనకు విబేధాలు వచ్చే అవకా శమే లేదని తేల్చి చెప్పారు రేవంత్. తెలంగాణ సీఎంగా ఉన్నా కాబట్టే రాష్ట్రంలో తనను ప్రశ్నిస్తున్నారని, అలాగే కేంద్రమంత్రిగా కిషన్ రెడ్డి ఉన్నారు కాబట్టే ఆయన్నీ రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన అంశాలపై ప్రశ్నిస్తు న్నారని అన్నారు. మిగతా రాష్ట్రాల కేంద్రమంత్రులు వారివారి రాష్ట్రాలకు కావాల్సినవన్నీ సాధించుకుంటున్నా రని, కానీ కిషన్ రెడ్డి మాత్రం తెలంగాణకు రావాల్సిన ప్రాజెక్టులు, నిధుల గురించి పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. తాను ఆరు గ్యారెంటీలు అడగడం లేదని, తెలంగాణకు ప్రధాని ప్రకటించిన రీజనల్ రింగ్ రోడ్డు, మెట్రో, మూసీ, కేంద్ర ప్రాజెక్టులు మాత్రమే అడుగుతు న్నట్లు చెప్పుకొచ్చారు. మెట్రోకి క్యాబినెట్ అనుమతి వస్తే పనులు ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు చెప్పుకొచ్చారు. హైదారాబాద్ గేమ్ ఛేంజర్ మెట్రో అంటూ రేవంత్ చెప్పుకొచ్చారు.

**ఆ ముగ్గురికి ఎమ్మెల్సీ ఇవ్వడంపై సీఎం క్లారిటీ**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో టిక్కెట్లు రానివారికి అధికారంలోకి వచ్చిన తర్వాత న్యాయం చేస్తానని హామీ ఇచ్చానని.. అవన్నీ ఇప్పుడు అమలు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. పార్టీ అనుబంధ విభాగాల్లో పని చేసిన వారికి ఒకే సారి 37 కార్పొరేషన్ చైర్మన్ పదవులు ఇచ్చానన్నారు. అలాగే అద్దంకి దయాకర్, విజయశాంతి, శంకర్ నాయక్‌కు ఎమ్మెల్సీలు ఇచ్చామన్నారు. డీసీసీ అధ్యక్షులందరికీ పదవులు ఇచ్చామని తెలిపారు.

కేంద్ర కేబినెట్‌లో ఉన్న నిర్మలా సీతారామన్ గతంలో తమిళనాడుకు మెట్రో ప్రకటనలో కీలక పాత్ర పోషించారన్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాత్రం తెలంగాణ రాష్ట్రం అంశాలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. మామునూరు ఎయిర్‌పోర్టుకు 253 ఎకరాల భూసేకరణ పూర్తి చేస్తామన్నారు. మెట్రో, మూసీ ప్రాజెక్టులకు కేంద్రం అనుమతిస్తే సరిపోతుందని.. బ్యాంకులు రుణాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. తెలంగాణలో ఏప్రిల్ నెలలో మూడు రోజుల పాటు భారత్ సమ్మిట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. 60 దేశాల నుంచి అతిథులను ఆహ్వానిస్తున్నామన్నారు.

# హైదరాబాదులో తాగునీటి సరఫరా లేక ప్రజలు తీవ్ర ఇబ్బంది

### మండలిలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

**కుత్బుల్లాపూర్ - మార్చి 13:(నవభూమి ప్రతినిధి):**శాసన మండలిలో జరిగిన కౌన్సిల్ సమావేశాలలో తాగునీరు, మంచినీటి తదితర సమస్యలపై మండలి లో ప్రసంగించిన మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాల ముందు ఉన్నటువంటి పరిస్థితి కనిపిస్తుందని, ఎక్కడ చూసినా మంచినీటి ట్యాంకర్లు ప్రజలు తాగునీటి కొరకు ఇబ్బంది పడే పరిస్థితి కనబడుతుందని దానికి సంబంధించి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. తాగునీటి సరఫరా సరిగా లేక ప్రభుత్వం సప్లై చేయలేని క్రమంలో ప్రజలు ట్యాంకర్లు కొంటున్నారని సమస్యపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని వారు కోరారు.

# ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుంది

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు

**కూకట్‌పల్లి, మార్చి 13, (నవభూమి ప్రతినిధి) :** ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. బాలనగర్ డివిజన్ పరిధిలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం నందు శ్రీ సంకష్ట హర గణపతి సహిత విజయదుర్గ మాత గజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవము ఇటీవలి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని గురువారం ఆలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు అందరూ ఆధ్యాత్మిక సమావేశంలో ఆయన పాల్గొని, సంకష్టహర గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అభివృద్ధిలో వడ్డేపల్లి రాజేశ్వరరావు చేస్తున్నటువంటి సహకారానికి ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు కృతజ్ఞత భావంతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులందరిని ఆత్మీయంగా పలకరిస్తూ కలిసి భోజనం చేశారు.





# ఫోర్త్ ఫేజ్ వెంచర్ 2కి సంబంధించి ఫైనల్ కాస్ట్, అధిక వడ్డీ సమస్యలను పరిష్కరించాలి

### కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్‌కు అసోసియేషన్ ప్రతినిధుల వినతి

**కూకట్‌పల్లి, మార్చి 13, (నవభూమి ప్రతినిధి) :** కేపీహెచ్ బీ కాలనీ ఫోర్త్ ఫేజ్ వెంచర్ 2 కి సంబంధించి ఫైనల్ కాస్ట్, అధిక వడ్డీ సమస్యలను పరిష్కరించాలని అసోసియేషన్ ప్రతినిధులు కోరుతూ గురువారం కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ను జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతి నిధులు మాట్లాడుతూ ఫోర్త్ ఫేస్ వెంచర్ 2 లోని ఫ్లాట్స్ కు హౌసింగ్ బోర్డ్ అధికారులు ఫైనల్ కాస్ట్ విషయంలో అధికంగా రేటు నిర్ణయిస్తున్నార న్నారు. అదే విధంగా వడ్డీ సైతం అధికంగా వేస్తూ తమను ఆందోళనకు గురి చేస్తున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. వెంటనే ఈ సమస్యను పరి ష్కరించాలని కోరారు. దీంతో బండి రమేష్ సాను కూలంగా స్పందిస్తూ సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్తానని, అవసరమైతే సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని బాధితులకు హామీ ఇచ్చారు. దీంతో నివాసితులు హర్షం వ్యక్తం చేశారు.



